# ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION

## Model Syllabus for General Telugu (I, II & III Semesters) in consonance with Curriculum framework w.e.f. AY 2025-26

### COURSE STRUCTURE

| Year | Semester | Course | Title of the Course | No. of Hrs /Week | No. of Credits |
|---|---|---|---|---|---|
| I | I | 1 | సాహితీ వసంతం | 4 | 4 |
| | II | 2 | సాహితి కుసుమాలు | 4 | 4 |
| II | III | 3 | సృజనాత్మక రచన | 4 | 4 |

**SEMESTER-I**

**COURSE 1:** సాహితీ వసంతం

| **Theory** | **Credits: 4** | **4 hrs/week** |
|---|---|---|

- **అభ్యసన లక్ష్యాలు**

యూనిట్ల సంఖ్య 5

పీరియడ్ల సంఖ్య: 60

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తించడం
   కవిబ్రహ్మ తిక్కన కాలంనాటి భాషా, సంస్కృతులను పరిచయం చేయడం
2. తెలుగుసాహిత్యంలోని శతకప్రక్రియ వైశిష్ట్యం తెలుసుకోడం, , సామాజిక అంశాలను తెలియజేయడం
3. జాషువా రచనాశైలీ వైశిష్ట్యాన్ని తెలియజేయడం, సమాజం పట్ల అవగాహన పెంపొందింపజేయడం
4. ఆధునిక వచనకవిత్వపాఠాలద్వారా ప్రక్రియా వైశిష్ట్యాన్ని, సామాజిక ఇతివృత్తాలనూ పరిచయం చేయడం
5. కథాసాహిత్యాన్ని పరిచయం చేయడం, ఆధునిక కథా రచనలద్వారా సామాజిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోడం
6. పద్యరచనలలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం,
7. వ్యాకరణాంశాల ద్వారా భాషాసామర్థ్యాన్ని పెంపొందింపజేయడం

సాహితీ వసంతం - పాఠ్య ప్రణాళిక

**యూనిట్ -I ప్రాచీన కవిత్వం**

**హితోపదేశం** – తిక్కన - ఆంధ్ర మహాభారతం – శల్యపర్వం – ప్రథమాశ్వాసం (41-66 పద్యాలు)

("మందిరంబు( బ్రవేశింపక ..." నుంచి "...పొందుగోరిన నదియేల పొసగు చెపుమ." వరకు)

- తిక్కన - కవి పరిచయం
- హితోపదేశం – పార్యాంశం
- యుద్ధం – నాడు, నేడు
- హితోపదేశం - పార్యాంశ సందేశం

**యూనిట్ -II శతకసాహిత్యం**

**ఆణిముత్యాలు** - ఏనుగు లక్ష్మణకవి – సుభాషిత రత్నావళి – విద్వత్పద్ధతి(1,2), ధైర్యపద్ధతి(3,4), శ్రీకాళహస్తీశ్వరశతకం(5,6), వేమన శతకం(7,8), భాస్కరశతకం(9,10)

- 1.“భూషలు గావు మర్త్యులకు ...”
- 2. “విద్య నిగూఢ గుప్తమగువిత్తము ...”
- 3. “ఆరంభింపరు నీచమానవులు ...”
- 4. “ఒకచో నేలను బవ్వళించు ...”
- 5. “ఒకరిం జంపి పదస్థులై ...”
- 6. “జాతుల్సెప్పుట, సేవచేయుట...”
- 7. చెప్పబడ్డ స్వాతిచినుకు...”
- 8. “నిక్కమైన మంచి నీలమొక్కటి...”
- 9. “సంతత పుణ్యశాలి...”
- 10. “పలుమఱు సజ్జనుండు...”

**యూనిట్ -III ఆధునిక పద్యకవిత్వం**

**వ్యత్యయము** – గుఱ్ఱం జాషువ - కొత్తలోకము (1 □□□□□ 20 □ □□□□□ □□□□)

- కవి పరిచయం
- వ్యత్యయము - పార్యాంశం
- రచనా నేపథ్యం
- కవిత్వాభివ్యక్తి

**యూనిట్ -IV ఆధునిక వచన కవిత్వం**

- 1. **‘కెమిస్ట్రీ ఆఫ్ టియర్స్’** – కొప్పర్తి – కవి పరిచయం
- పార్యాంశం
- 2. **బొగ్గులపొయ్యి** - ప్రగతి, ఎం. - కవయిత్రి పరిచయం
- పార్యాంశం

**యూనిట్ -V కథాసాహిత్యం**

- 1. కాశెవ్వ బోగాతం – స.వెం. .రమేశ్ – రచయిత పరిచయం
- 2. మాయ - రావిశాస్త్రి – రచయిత పరిచయం
- పార్యాంశం
- పార్యాంశం

## వ్యాకరణం

- సంధులు: అత్వ, ఇత్వ, ఉత్వ, త్రిక, యడాగమ, రుగాగమ, సరళాదేశ, గసడదవాదేశ సవర్ణ దీర్ఘ, గుణ, యణాదేశ, వృద్ధి సంధులు.
- సమాసాలు: తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

- **ఆధార గ్రంథాలు:**

1.శ్రీమదాంధ్ర మహాభారతము – శల్యపర్వము - తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
2.సుభాషిత రత్నావళి – ఏనుగు లక్ష్మణకవి
3.వేమన శతకం
4.భాస్కరశతకం
5. జాషువ సర్వలభ్యరచనల సంగ్రహం – మనసు ఫౌండేషన్ వారి ప్రచురణ.
6.కొప్పర్తి కవిత్వం – శ్రీశ్రీ ప్రింటర్స్, విజయవాడ.
7. 'నీలకురింజి సముద్రం' కవితల సంపుటి – తూముచర్ల రాజారాం (సం.) ప్రగతి కవిత్వం, ఛాయా పబ్లికేషన్స్, హైదరాబాద్

- **సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1.నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన మొదలైన ప్రసిద్ధ కవుల పాఠ్యాంశేతర పద్యాలను ఇచ్చి, విద్యార్థులచేత సమీక్షలు రాయించడం; ఆయా పద్యాల్లోని యతిప్రాసాది ఛందోవిశేషాలను గుర్తింపజేయడం.
2.తెలుగులోని శతకసాహిత్యవైశిష్ట్యాన్ని అధ్యయనం చేయించడం.
3. విద్యార్థులచేత పాఠ్యాంశాలకు సంబంధించిన వ్యాసాలు రాయించడం (సెమినార్/అసైన్మెంట్).
4. ప్రాచీన పాఠ్యాంశాలలోని సమకాలీనతను గూర్చిన బృంద చర్చ, ప్రాచీన సాహిత్యాన్ని నేటి సామాజిక దృష్టితో పునర్మూల్యాంకనం చేయించడం.
5. చారిత్రక, సాంస్కృతిక అంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.
6. వ్యక్తిగత/బృంద ప్రాజెక్టులు చేయించడం.
7. వివిధ పత్రికలు సోమవారం ప్రచురించే సాహితీ పేజీలను పరిశీలించడం.

- **అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.
1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తిక్కన కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాచరిక విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు.
2. శతకసాహిత్యంలో కనిపించే నైతిక విలువలనూ, సార్వకాలిక సామాజిక, మానవీయ విలువలనూ గ్రహిస్తారు.
3. జాషువ రచనారీతినీ, ఆధునికసాహిత్యంలో పద్యరచనాశిల్పాన్ని, సమాజంలో పేద-ధనిక వ్యత్యాసాల విషయంలో కవి సునిశిత పరిశీలనా నైపుణ్యాన్ని గమనించగలరు.
4. వచన కవిత్వంలో ఆధునిక కవుల అభివ్యక్తి వైవిధ్యాన్ని, ఆలోచింపజేసే సమకాలీన జీవన ఇతివృత్తాలనూ తెలుసుకుంటారు.

5. నిరుపేదల జీవన పోరాటాలను, వ్యవస్థలలో వివిధ పదవులలో ఉన్నవారికి ఉండవలసిన సామాజిక బాధ్యత, సేవాదృక్పథం, మానవీయ విలువల అవసరాన్ని గ్రహిస్తారు.

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాలను పెంపొందించుకుంటారు.

- <u>ప్రశ్నాపత్ర నమూనా</u>

**అ-విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు 5x4=20 మా.

కింది 8 ప్రశ్నలలో ఏవైనా 5 ప్రశ్నలకు సమాధానం రాయాలి.

అ. కంఠస్థ పద్యాలు (**పాఠ్యాంశాలనుంచి ఎంపికచేసిన పద్యాలు**)

ఆ. పద్యానికి భావం రాయడం (**పాఠ్యాంశాలనుంచి ఎంపికచేసిన పద్యాలు**)

ఇ. కవిపరిచయం

ఈ. చిన్న ప్రశ్న

ఉ. చిన్న ప్రశ్న

ఊ. చిన్న ప్రశ్న

ఋ. సంధులు

ౠ. సమాసాలు

**ఆ - విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు- ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5x10=50 మా

అ. ప్రతిపదార్థ పద్యాలు (అంతర్గత ఛాయిస్) (2-1)

I వ యూనిట్ నుంచి ఒకటి, III వ యూనిట్ నుంచి ఒకటి రెండు పద్యాలు ప్రతిపదార్థాలకోసం ఇవ్వాలి.

ఆ. I, III యూనిట్ల నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఇ. II యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఉ. IV యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఊ. V యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)